APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 52 గుంటూరు, ఆదివారం 02- 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-




శ్రీకాకుళం

# కాశీబుగ్గలో తీవ్ర విషాదం








**అమరావతి, నవంబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విషాదం చోటు చేసుకుంది. వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఘటనలో 9 మంది భక్తులు చనిపోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిని కాశీబుగ్గలోని ఆస్పత్రికి తరలించారు.ముగ్గురి పరిస్థితి విషమం: కాశీబుగ్గ చిన తిరుపతిగా పేరొందిన విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో ఏడుగురు భక్తులు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. తొక్కిసలాటలో 13 మందికి గాయాలు కాగా వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పలాస ఆస్పత్రిలో ఉన్నవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇవాళ ఆలయానికి 15 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.ప్రతి వారం 1500 నుంచి 2 వేల మంది భక్తులు దర్శనం కోసం వస్తారని హెూంమంత్రి అనిత తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని అన్నారు. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడిందని చెప్పారు. రెయిలింగ్ ఊడిపడటంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో భక్తులు మృతిచెందడం బాధాకరమని అనిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామన్నారు. గాయపడినవారికి ప్రాణాపాయం లేదని తెలుస్తోందని హెూంమంత్రి తెలిపారు. ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండాను కలెక్టర్, ఎస్పీ పిలిపించారు. ఆలయంలో హరిముకుంద్‌పండా నుంచి వివరాలు సేకరించారు. మృతి చెందిన భక్తుల వివరాలు: మృతులు టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి (50), టెక్కలి మండలం పిక్కసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేటకు చెందిన ఎం.నీలమ్మ (60), మందస మండలం బెల్లుపటియాకు చెందిన డి.రాజేశ్వరి (60), నందిగామ మండలం శివరామపురానికి చెందిన సి.యశోదమ్మ (56), మందస మండలం గుడిభద్రకు చెందిన రూప, కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన డొక్కడ అమ్ములు (55), మందసకు చెందిన బోర బృందావతి (60), సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన లోళ్ల నిఖిల్ (12)గా గుర్తించారు.


క్షతగాత్రుల వివరాలు: బి.కళ, డి.కాంతమ్మ, సి.కాంతమ్మ, పి.నాగమ్మ, డి.భారతి, పి.సూరమ్మ, పి.గౌరి, ఆర్.రమాలక్ష్మి, జి.చిట్టెమ్మ, ఎస్.వెంకటమ్మ, పి.జయమ్మ, పి.సీతమ్మ, పి.నరసమ్మ, బి.మమత, బి.సరోజినమ్మ గాయపడ్డారు.

## కాశీబుగ్గ ఘటనపై
### పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి



**శ్రీకాకుళం, నవంబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు. మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది. భక్తుల రద్దీతో రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరూ పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులని ఆదేశించారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి తమ ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుందని భరోసా కల్పించారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవదాయ శాఖ అధికారులని ఆదేశించారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..



**నవంబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘోర తొక్కిసలాటలో 9 మంది భక్తులు మరణించడం అందరినీ కలిచివేసింది. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలతో పోటెత్తడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనపై పులువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మోదీ ఎక్స్‌గ్రేషియా

వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరమని ప్రధాని మోదీ అన్నారు. "తమ సన్నిహితులను, ఆప్తులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి బంధువులకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.


అమిత్ షా సంతాపం..

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా ఈ దుర్ఘటనపై స్పందించారు. శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణనష్టం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని అమిత్ షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ప్రమాదానిక గల కారణాలు

మరోవైపు ఆలయంలో సరైన భద్రతా చర్యలు చేపట్టకపోవడంతోనే తొక్కిసలాట జరిగినట్టు భక్తుల ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం 3 వేల మంది భక్తుల కోసం ఏర్పాట్లు చేశామని చెబుతున్నారు. కానీ ఇవాళ ఏకాదశి కావడంతో 25 వేల మందికి పైగా భక్తులు వచ్చినట్టు తెలుస్తోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోట్టెత్తడంతో కంట్రోల్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు.

## కాశీబుగ్గకు బయలుదేరిన మంత్రి లోకేష్



**శ్రీకాకుళం, నవంబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పెను విషాదం చోటు చేసుకుంది. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ కాశీబుగ్గ తొక్కిసలాట జరిగిన ప్రాంతానికి హుటాహుటిన బయలుదేరారు. హైదరాబాద్ నుంచి విశాఖకు బయలుదేరిన మంత్రి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కాశీబుగ్గకు చేరుకుంటారు. ఆపై తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఈ ఘటనలో మృతుల కుటుంబసభ్యులను, గాయపడిన వారిని పరామర్శించనున్నారు. అలాగే బాధితులను ఆదుకునేందుకు చేసే సహాయం, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమీక్ష జరుపనున్నారు.

## పోస్టుమార్టం పూర్తి..
### స్వస్థలాలకు కాశీబుగ్గ మృతదేహాలు తరలింపు



**శ్రీకాకుళం, నవంబర్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన 9 మంది భక్తుల మృతదేహాల పోస్టుమార్టం పూర్తయింది. పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోస్టుమార్టం అనంతరం ప్రత్యేక అంబులెన్సుల్లో స్వస్థలాలకు మృతదేహాలను తరలించారు. ఈ ఘటనలో బాలుడు సహా 9 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. గాయపడిన వారికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది.

# వేటపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం: వేటపాలెం, బాపట్ల జిల్లా:** ఎన్టీఆర్ భరోసా పథకంలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం వేటపాలెం గ్రామంలో పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య గారి ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ, పార్టీ నాయకులు చుండూరు నాగాంజనేయులు, అలాగే సచివాలయ సిబ్బంది ధరణి పాల్గొన్నారు. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని వారు తెలిపారు.

కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామ ప్రజలు నేతల సేవా తపనను అభినందించారు.

# వేటపాలెం సారస్వత నికేతన లైబ్రరీ ం విజ్ఞానానికి నిలయమయిన నూరేళ్ల చరిత్ర







**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:** వేటపాలెం గ్రామంలో నిలిచి ఉన్న సారస్వత నికేతన లైబ్రరీ నిజంగా ఒక విజ్ఞాన ఘని. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహకారం లేకుండానే గత వందేళ్ల పైగా ఈ లైబ్రరీ నిరంతరంగా కొనసాగుతూ ప్రజలకు జ్ఞాన దీప్తి పంచుతోంది.

1918 సంవత్సరంలో ఊటుకూరి వెంకట సుబ్రయి శ్రేష్టి గారు ఈ లైబ్రరీని స్థాపించారు. అప్పటి నుంచి నేటి వరకు ఇది విద్యార్థులకు, సాహిత్య ప్రియులకు, పుస్తకాభిమానులకు ఒక ఆలయంలా మారింది. "చిరిగిన చొక్క అయినా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో" అనే పెద్దల మాటను సాకారం చేస్తూ ఈ లైబ్రరీ విద్యకు సేవలందిస్తోంది.

ఇక్కడ సుమారు లక్ష ఇరవై ఐదు వేలకుపైగా పుస్తకాలు ఉన్నాయి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృత భాషల్లో పుస్తకాలు మాత్రమే కాకుండా రామాయణం, భాగవతం, తాళపత్ర గ్రంథాలు వంటి అరుదైన సంపద కూడా ఇక్కడ లభిస్తోంది.

ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఏమిటంటే, 1942 సంవత్సరం నాటి ఆంధ్రపత్రిక నుండి నేటి వరకు ఉన్న అన్ని పత్రికలు కూడా ఇక్కడ భద్రంగా ఉంచబడ్డాయి. ఇది చరిత్ర ప్రేమికులకు, పరిశోధకులకు ఓ విలువైన వనరుగా మారింది.

ఈ లైబ్రరీని సందర్శించిన వారిలో అనేకమంది %ఖూా% అధికారులు, న్యాయమూర్తులు, సినీ ప్రముఖులు, సాహితీవేత్తలు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు. వారి మాటల్లో ఈ లైబ్రరీ వేటపాలెం గర్వకారణమని చెబుతారు.

రోజూ సుమారు 30 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ చదువుకుంటూ కంపిటిటివ్ ఎగ్జామ్స్‌కి సిద్ధమవుతున్నారు. ఈ లైబ్రరీలో చదివిన అనేకమంది యువకులు గ్రూప్స్, పోలీస్ శాఖ, రైల్వేలు వంటి విభాగాల్లో ఉద్యోగాలు సంపాదించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యా పరమైన అభివృద్ధికి పునాది వేస్తున్న వేటపాలెం లైబ్రరీ,

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా పరమైన అభివృద్ధికి పునాది వేస్తున్న వేటపాలెం లైబ్రరీ, విద్యార్థులు మరియు యువతకు ఒక జ్ఞాన దీపంలా మారింది. పాఠశాలలు, కళాశాలలు చదివే విద్యార్థులు మాత్రమే కాకుండా, ఉద్యోగార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కూడా ఈ లైబ్రరీని విస్తృతంగా వినియోగిస్తున్నారు.

లైబ్రరీ ప్రెసిడెంట్ %ఎ జ ఎ% మల్లికార్జున ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ లైబ్రరీలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పుస్తకాలు, వార్తాపత్రికలు, మరియు పత్రికలు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం పోటీ పరీక్షల పుస్తకాల విభాగం ఏర్పాటు చేయడం జరిగింది.

లైబ్రరీ ఇన్‌చార్జి శ్రీవల్లి గారు మాట్లాడుతూ, "పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రతిరోజూ విద్యార్థులు లైబ్రరీకి వస్తున్నారు. కొత్త పుస్తకాలు కొనుగోలు చేసేందుకు దాతల సహకారం కూడా అందుతోంది" అన్నారు.

లైబ్రరీ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు,కార్యదర్శి కాకరపర్తి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ, "యువత చదువులో ముందుకు సాగాలంటే లైబ్రరీల వినియోగం తప్పనిసరి. అందుకే మేము ఈ లైబ్రరీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము" అన్నారు.

స్థానిక యువకులు కూడా ఈ లైబ్రరీని అభినందిస్తున్నారు. "మేము ఇంట్లో చదవడం కంటే లైబ్రరీలో చదవడం ఎక్కువ ఫలితాన్నిస్తుంది. ప్రశాంత వాతావరణం ఉండటంతో మనసు కేంద్రీకృతమవుతుంది," అని విద్యార్థి సాయి తెలిపారు. ఇలా వేటపాలెం లైబ్రరీ గ్రామంలోని యువతకు జ్ఞానప్రదాతగా, భవిష్యత్తు నిర్మాణానికి దారిగా నిలుస్తోంది.

# సీనియర్ పాత్రికేయుడు ఎమ్మెస్ నాగేశ్వరరావును పరామర్శించిన ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు.





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. పులిమెల మాణిక్యం.** మాచర్ల నియోజకవర్గ సాక్షి పేపర్ ఇన్‌చార్జి, ఏపీడబ్ల్యూజే యూనియన్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సంగతి తెలిసిందే.ఆయన ఆరోగ్యం కుదుటపడిన అనంతరం ఇంటికి డిశ్చార్జ్ అయిన సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ,రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,ఐజేయూ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు,జిల్లా నాయకులు నాగరాజు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి,చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు నరసరాజు, మాగులూరి రాంబాబు, పఠాన్ జాన్ ఖాన్, పాపారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి,పుల్లారెడ్డి, పల్నాడు జానీ,అక్బర్ జానీ,చంద్రారెడ్డి, పగిడిపల్లి విజయ్, ఓరుగంటి చెన్నకేశవరావు,గట్ల కోటిరెడ్డి,పులిమెల మాణిక్యం,తదితర మీడియా మిత్రులు కలిసి నాగేశ్వరరావును పరామర్శించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ,"ఏపీడబ్ల్యూజే యూనియన్ అభివృద్ధి కోసం, తోటి జర్నలిస్టుల హితాన్ని కాపాడడంలో ఎమ్మెస్ నాగేశ్వరరావు విశేష సేవలు అందించారు.ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు.రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావుకు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు అందజేశారు.మాచర్ల ఏపీడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో మీడియా మిత్రులు ఏర్పాటు చేసిన 77620 క్యాష్ ను ఎమ్మెస్ నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, యూనియన్ నాయకులు అందజేశారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి నివాళులు అర్పించిన శాసన సభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు అని పేర్కొన్నారు సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కంబాల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**గోకవరం నవంబర్ 01. క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా ప్రజలకు విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగ రాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, రాయపాటి సత్యనారాయణ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, ధార శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కావ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** దాచేపల్లి లో జరిగిన అమరావతి మండల నాయకులు పోలిశెట్టి సత్యనారాయణ కుమార్తె నూతనంగా ఏర్పాటుచేసిన కావ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో గంగారావు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు శనివారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా అందించారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు . ఇచ్చిన వాగ్దానాన్ని తూచ తప్పకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో నితీష్ , మణికంఠ, తమ్మిశెట్టి వెంకటగిరి , ఏసు పదం తదితరులు పాల్గొన్నారు

## హుండీ పగలగొట్టి నగదు చోరీ కేసు నమోదు చేసిన సిఐ అచ్చయ్య




క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి గ్రామ శివారులో విజయవాడ రోడ్డు లో గల పెద్దింటమ్మ తల్లి అమ్మవారి గుడిలో 31.10. 2025 న అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుడి లోపల హుండిని పగలగొట్టి హుండీలోని దాదాపు 8000 రూపాయల నగదును తీసుకెళ్లడం జరిగిందని అమరావతి సిఐ అచ్చయ్య శనివారం తెలిపారు . సిఐ మాట్లాడుతూ కేస్ నమోదు చేసి ప్రత్యేక టీం తో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు . సిబ్బంది ఎస్ఐ రాజశేఖర్ తదితరులున్నారు

## పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఏటుకూరి బ్రహ్మయ్య





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరుపేదలకు వరం లాంటిదని పెదకూరపాడు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య శనివారం అన్నారు సందర్భంగా నాయకులతో, అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందించారు ఈ కార్యక్రమంలో గల్ల బాబురావు, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ గోపాలరావు, మక్కెనసాగర్, చెన్నుపాటి బుల్లిబాబు, హంద్ర ప్రసాద్, పెనుముచ్చు రమేష్ , అజీముల్లా, మహిళా నేత ముంతాజ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు .

# ఆపదలో ఉన్న వారికి కంబాల చేయూత

### పలువురికి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం

గోకవరం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి గోకవరం నవంబర్ 01: అనారోగ్య సమస్యలతో, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పలువురి పేదలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ రాజేశ్వరరావు లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులు సహాయం అందించాలని రాయపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరగా స్పందించిన ఆయన పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన సమ్మంగి కృష్ణ గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు. అతని వైద్య ఖర్చులకు పది వేలు రూపాయలు, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం చీడిపాలెం గ్రామానికి చెందిన గిరిజనుడు పల్లాల రాంబాబు డెంగ్యూ ఫీవర్ వచ్చి కోమాలోకి వెళ్లిపోయి, రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు గంగవరం మండలం పెద్ద అడ్డపల్లి గ్రామ బీజేపీ నాయకురాలు సుధా ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి సహాయం చేయాలని కోరగా స్పందించిన ఆయన పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే అడ్డతీగల



గ్రామానికి చెందిన గిరిజన యువతి ఎరుపోతు వరలక్ష్మికి కాకినాడ యశోద నర్సింగ్ కళాశాలలో సీటు వచ్చింది. పేద కుటుంబం కావడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, కళాశాల ఫీజు కోసం సహాయం అందించాలని, కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరగా స్పందించిన ఆయన 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పెన్షన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న క్రోసూరు మండల నాయకులు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : కోసూరు మండలం కోసూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల తెదేపా నేతలు నల్లజాల కోటేశ్వరరావు, మన్యం శ్రీనివాసరావు, దుద్దుల యెహోను, అనుముల వెంకటరెడ్డి ఈ సందర్భంగా అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందించారు వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ప్రజా ఆదరణ పొందిందని , క్రమం తప్పకుండా పెన్షన్లు పంపిణీ చేస్తూ పేదల హృదయాలలో నిలిచిపోయిందన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధి దార్లు తదితరులు పాల్గొన్నారు .

## పొందుగల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కొమ్మలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గం, అమరావతి మండలం పొందుగుల గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ . ఈ సందర్భంగా లబ్ధిదారులకు తానే స్వయంగా అధికారులతో కలిసి పెన్షన్లు అందజేశారు . కొమ్మలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలు కూటమి పాలన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాయని , సూపర్ సిక్స్ చిన్న వాగ్దానం ప్రకారం ప్రతినెలా క్రమం తప్పకుండా పెన్షన్ ముందుగానే అందిస్తూ నిరుపేదలలో ప్రభుత్వ సంతోషం కలిగిస్తుంది అని అన్నారు . పెన్షన్ పొందిన లబ్ధిదారులు మరోసారి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో అమరావతి మండల నాయకులు భవిరిశెట్టి సదాశివరావు, కన్యధార వసంతరావు, మంచినేని రాజా, ఇంకా వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారుమరియు యరపతినేనినేని గారు





గురజాల నియోజకవర్గం దాచేపల్లి పట్టణం మెయిన్ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కావ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారుమరియు గురజాల శాసన సభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు

## అచ్చంపేట మండల కమిటీ అత్యవసర సమావేశం





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాలతో అచ్చంపేట మండలం లోని 23 గ్రామ కమిటీల అధ్యక్షుల సమావేశం శనివారం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో ముఖ్య అంశములు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం తెలిపారు . ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు .

# నరసరావుపేటలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

## శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం
## శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లాబ్యూరో ఏం. రవి** నరసరావుపేట, నవంబర్ 1:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండ వేసి జ్ఞాపకాలు నెరవేర్చారు. అనంతరం నరసరావుపేట శివుని బొమ్మ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పొట్టి శ్రీరాములు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ “అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 56 రోజుల పాటు %–% అంటే డిసెంబర్ 15, 1952 వరకు %–% ఆ దీక్ష కొనసాగింది. ఆ సమయంలో ఆయన శరీర బరువు 20 కిలోలకు పడిపోయింది. చివరికి మద్రాసు (ప్రస్తుత చెన్నై) ఆయన నివాసంలో ఆత్మార్పణ చేశారు. ఈ త్యాగం వల్లే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షలో 56వ రోజు ముగిసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. ఇది తెలుగు జాతి చరిత్రలో అక్షరాలతో లిఖించిన మహోన్నత త్యాగం. ఆయన ఆశయాలను కాపాడుకుంటూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి” అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 1946 నుంచి 1948 మధ్యకాలంలో హరిజనులకు ఆలయ ప్రవేశం కోసం మూడుసార్లు నిరాహార దీక్ష చేసి హరిజనోదరణకు పాటుపడ్డారు. ఇలాగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొట్టి శ్రీరాములు సేవా సమితి సభ్యులు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో దాదాపు 100 మంది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, బుక్స్ పంపిణీ చేశారు.

# నిరుపేదలకు చేయూత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నందిగం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** నిరుపేదలకు చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం శనివారం అన్నారు . ఈ సందర్భంగా కొత్తపల్లి, చింతపల్లి, కోనూరు గ్రామాల్లో అధికారులతో కలిసి లబ్ధిదారులకు తానే స్వయంగా పెన్షన్ అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టేకోట శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి బత్తుల శ్రీనివాసరావు, కూకట్లపల్లి, అయ్యప్ప, రాజు, గొల్లమూడి పూర్ణచంద్రరావు పంచాయతీ కార్యదర్శి పంతులు నాయక్ బూత్ , యూనిట్ , క్లస్టర్ ( కన్వీనర్ , కో- కన్వీనర్లు ) , గ్రామ/వార్డు పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ,

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సాయి లీల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు మండల ఎంపీడీవో సాయి లీల సందర్భంగా నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందించారు . ఈ కార్యక్రమంలో 75 తాళ్లూరుగ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల ప్రసాద్,సొసైటీ డైరెక్టర్ కల్లి సుందర్ రామిరెడ్డి,గుత్తికొండ ఆంజనేయ రెడ్డి,యన్నం శ్రీనివాసరెడ్డి,రావులపాటి అనిల్, బలుసుపాటి సాంబశివరావు,గోగులపాటి యువరాజు,దొడ్డ గోపయ్య, తాళ్లూరి రమేష్,సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని, అభివృద్ధి సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని 15వ వార్డ్ లిశాలివాహన నగర్లో మరియు నూజెండ్ల మండలం వి అప్పాపురం గ్రామంలో %ంఎ% కాలనీలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. నగర్ లోని పలువురు వృద్ధులకు ఆయన స్వయంగా పింఛన్లు అందజేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డ్రోన్ల పంపిణీ - పొలంలో దిగి వరి నాటు వేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి ఆధునిక సాంకేతికతను జోడించేందుకు ఉద్దేశించిన కార్యక్రమం నూజెండ్ల గ్రామంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు, వ్యవసాయ అవసరాల కోసం ఉద్దేశించిన అత్యాధునిక వ్యవసాయ లిడ్రోన్లను చీఫ్ విప్ పంపిణీ చేశారు ఈ డ్రోన్లు క్రిమిసంహారక మందులు, ఎరువులు చల్లడం వంటి పనులను తక్కువ సమయంలో, సమర్థవంతంగా పూర్తి చేయగలవని ఆయన తెలిపారు. జీవీ మాట్లాడుతూ, “మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. శ్రమను తగ్గించి, దిగుబడిని పెంచడంలో ఈ డ్రోన్లు ఎంతగానో ఉపకరిస్తాయి,” అని అన్నారు. జీవీ స్వయంగా గ్రామ పొలంలో దిగి రైతులతో కలిసి వరి నాటు వేశారు. రైతులతో మమేకమై వారి కష్టాలను తెలుసుకుంటూ, స్వయంగా పొలం పనులు చేయడంతో రైతులు మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్యకు సీఎం నుంచి అభినందన పురస్కారం

**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**ముంతా తుఫాన్ కారణంగా చీరాల నియోజకవర్గంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేసినందుకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య గారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో అభినందన పురస్కారం అందజేయడం జరిగింది. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న తీర ప్రాంతాల్లో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక బృందాలతో సమన్వయం కల్పించడం, నిత్యావసరాలు, భోజన ప్యాకెట్లు, త్రాగునీటి సరఫరా వంటి అంశాల్లో ముందుండి పర్యవేక్షణ చేసిన ఎమ్మెల్యే గారి కృషిని ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. ఈ సందర్భంగా శుక్రవారం చీరాల టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మాలకొండయ్య గారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తుఫాన్ సమయంలో ఆయన చూపిన నాయకత్వం, ప్రజల పట్ల చూపిన అంకితభావం అందరికీ ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, యువత నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు. చీరాల ప్రజలు ఎమ్మెల్యే మాలకొండయ్య గారి సేవాభావాన్ని ప్రశంసిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.



# తాడికొండ నియోజకవర్గంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ నియోజకవర్గం లోని పలు మండలాల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా తానే స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు . ఫిరంగిపురం మండలం గొల్లపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.